


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక




ప్రచురణ : నిజామాబాద్ బుధవారం 17-04-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 103 పేజీలు: 4 వెల : రూ 2-00

## శ్రీ సీతారాముల కటాక్షమే...









2024 చైత్ర మాసం శుక్ల పక్ష నవమి రోజున శ్రీరామనవమి అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపు కుంటారు. ఈ సందర్భంగా సీతారా ముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించడంఆనవాయితీ. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆలయాల్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతాయి. బెల్లంతో చేసిన పానకం, వడ పప్పును దేవునికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ పవిత్రమైన రోజున శ్రీరాముడిని పూజించి కొన్ని నియమాలు పాటిస్తే సుఖ సంతోషాలు, సిరి సంపదలతో అందరి జీవితాలు విరాజిల్లుతాయని పెద్దలు చెబుతారు.

**శ్రీరామనవమి రోజు ఇలా చేస్తే..** ఇంట్లో శాంతి, సంతోషం ఉండాలంటే శ్రీ రామ నవమి రోజున రాముని కటాక్షంతో ఐశ్వర్యం పొందాలంటే రాముడిని శంఖం, పసుపు రంగు గవ్వలను పూజించాలి. అమ్మవారికి తామర పూలను, ఎర్రని రంగు గల పువ్వులను సంపర్పించడం ద్వారా కూడా ఆర్థిక ఇబ్బందుల నుంచి విముక్తి పొందవచ్చని పండితులు చెబుతున్నారు. గ్రహ దోషాలు తొలగిపోవాలంటే, ఐదు గవ్వలను ఎర్రటి గుడ్డలో కట్టి ఒక పాత్రలో ఉంచి, తులసి మొక్క వద్ద ఉంచడం వలన గ్రహ దోషాలు తొలగిపోయే అవకాశం ఉందట.రామాయణాన్ని పఠించడం, హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల కూడా సంతోషం కలుగుతుం దట. సంపద, శ్రేయస్సు వృద్ధి అవుతుంది.నవమి రోజున దుర్గ అమ్మవారిని కూడా పూజిస్తారు. దుర్గా సప్తశతి పారాయణం చేస్తే మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని నమ్ముతారు. దీర్ఘకా లిక అనారోగ్యంతో బాధపడుతు న్నవారు దుర్గా దేవిని పూజించి ఆగ్నేయ మూలలో నెయ్యి దీపం వెలిగిస్తే వ్యాధుల నుంచి ఉపశమనం కలిగి ఆరోగ్యాన్ని పొందవచ్చని చెబుతారు.రామాలయానికి కుంకుమ జెండాను దానం చేయడంతోపాటు, దేవతలకు పసుపు ఆహారాన్ని సమర్పిస్తారు. శ్రీరాముడికి కుంకుమ కలిపిన పాలతో అభిషేకం చేస్తే ధనలాభం కలుగుతుందని విశ్వాసం.ప్రధానంగా రామమందిరంలో 'శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే.. సహస్తనామతత్తుల్యం శ్రీరామ నామ వరాననే'ఈ మంత్రాన్ని 108 సార్లు జపిస్తే అంతా మంచి జరుగుతుందని రామభక్తుల విశ్వాసం.రామనవమి రోజున దేవుడికి పసుపు బట్టలు సమర్పించడం శుభప్రదంగా భావిస్తారు. అలాగే పేదలకు అన్న దానం, వస్త్రదానం చేస్తారు. ఈ రోజు హనుమంతుని విగ్రహం దగ్గర చందనం తీసుకుని.. సీతమ్మవారి పాదాలకు పూస్తే కోరిన కోరికలు నెరవేరతాయట.

## శ్రీరామ నవమి వేడుకలపై 'తృణమూల్' కుట్ర: ప్రధాని మోదీ



కలకత్తా: ఏప్రిల్16 శ్రీరామనవమి వేడుకలను అడ్డుకునేందుకు తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) కుట్ర పన్నిందని ప్రధాని మోదీ ఆరోపించారు. మంగళవారం(ఏప్రిల్ 16) పశ్చిమబెంగాల్‌లోని బలూర్‌ఘాట్‌లో జరిగిన ఎన్నికల సభలో మోదీ ప్రసంగించారు.' అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్టాపన జరిగిన తర్వాత జరుగుతున్న మొదటి రామనవమి వేడుక ఇది, రామ్‌నవమి వేడుకలను ఆపేందుకు టీఎంసీ ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుంది.ఎన్నో కుట్రలు చేస్తుంది. కానీ చివరికి నిజమే గెలుస్తుంది. ఈసారి రామ్‌నవమి వేడుకలు జరుపుకునేందుకు కోర్టు అనుమతిచ్చింది. రామ్‌నవమి ఊరేగింపు అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగి తీరుతుంది. ఇందుకుగాను బెంగాల్ సోదరులు, సోదరీమణులకు నేను అభినందనలు తెలుపుతున్నాను'అని మోదీ అన్నారు.

## రారండోయ్.. రామయ్య పెళ్లికి..

భద్రాచలంలో సీతారాముల కల్యాణం
పెళ్లి వేడుకకు ముస్తాబైన మిథిలా స్టేడియం
రామయ్య చెంతకు తరలివస్తున్న భక్తజనం
రాష్ట్ర ప్రభుత్వం తరఫున తలంబ్రాలు తీసుకొచ్చిన సీఎస్ శాంతికుమారి
ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల

4









బాలరాముని శోభాయాత్ర ను గ్రామస్తులందరు విజయవంతం చేయాలని.....అభినందనలతో....

లోకంతీరు ఎడిటర్..
బ్యాగల్ శ్రీనివాస్..
లోకంతీరు టీమ్....

# రారండోయ్.. రామయ్య పెళ్లికి..

**భద్రాచలంలో సీతారాముల కల్యాణం**
**పెళ్లి వేడుకకు ముస్తాబైన మిథిలా స్టేడియం**
**రామయ్య చెంతకు తరలివస్తున్న భక్తజనం**
**రాష్ట్ర ప్రభుత్వం తరఫున తలంబ్రాలు తీసుకొచ్చిన సీఎస్ శాంతికుమారి**
**ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల**



భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్ 16 ( **లోకంతీరు**) : సరికొత్త రంగులు అద్దుకొని.. విద్యుద్దీప కాంతులతో మురిసిపోతున్న భద్రాద్రి పుణ్యక్షేత్రం సీతారాముల కల్యాణానికి రా.. రామ్మంటూ భక్తుజనులకు ఆహ్వానం పలుకుతోంది. బుధవారం ఉదయం సీతారాముల కల్యాణం జరిగే వేదిక మిథిలా ప్రాంగణం సర్వ హంగులు అద్దుకున్నది. రామయ్య పెళ్లికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సీఎస్ శాంతికుమారి రాష్ట్ర ప్రభుత్వం తరపున సమర్పించేందుకు మంగళవారం భద్రాచలం చేరుకున్నారు. గత వారం రోజుల నుంచి కలెక్టర్ ప్రియాంక ఆల భద్రాచలంలో మకాం వేసి పెళ్లి ఏర్పాట్లను, భక్తుల కోసం కల్పించే సౌకర్యాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు రామయ్య పెళ్లి పనులకు సంబంధించిన కార్యక్రమాలను చకచకా పూర్తి చేయించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా.. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎస్పీ రోహిత్ రాజు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. భద్రాచలంలో ఎటు చూసినా సీతారాముల కల్యాణ శోభ కనిపిస్తోంది. రాములోరి కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు ఈసారి భారీగా తరలిరానున్న నేపథ్యంలో అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. భక్తులకు సరిపోయే విధంగా లడ్డూలు, తలంబ్రాలను భారీగా సిద్ధం చేశారు.

**అమృత ఘడియల కోసం :** బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి రామయ్య పెళ్లి తంతును చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భద్రాచలం తరలివస్తున్నారు. పెళ్లి తర్వాత రామయ్య పట్టాభిషేకం ఘట్టాన్ని కూడా కనులారా తిలకించేందుకు ఆసక్తి చూపుతున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ, రైల్వే శాఖలు ప్రత్యేక రవాణా ఏర్పాట్లు చేశాయి. ఆంధ్రా, ఒరిస్సా, ఛతీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు ఇప్పటికే భద్రాచలం చేరుకున్నారు.

**సీఎం, మంత్రులకు ఎన్నికల కోడ్ అడ్డంకి..:** ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో శ్రీరామ నవమికి ప్రజాప్రతినిధులు హాజరుకావడం లేదు. ప్రభుత్వం తరఫున సీఎస్ శాంతికుమారి హాజరై స్వామివారి కల్యాణానికి తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పిస్తారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, కలెక్టర్ ప్రియాంక ఆల భద్రాచలంలో ఇతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వీఐపీ, వీవీఐపీ గ్యాలరీల్లో కేవలం అధికారులు, భక్తులు మాత్రమే కల్యాణాన్ని తిలకించనున్నారు. అన్ని సెక్టార్లలో తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, కూలర్లు ఏర్పాటు చేశారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని వీక్షించడానికి ఎల్ఈడీ స్క్రీన్‌లను అమ్చారు.

పర్ణశాలలో రామయ్య కల్యాణంభద్రాద్రి రామయ్య కల్యాణంతోపాటు రామయ్య నడయాడిన పుణ్యభూమి పర్ణశాలలో సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించనున్నారు. ఇందుకోసం దేవాదాయ శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. అలాగే భద్రాద్రి జిల్లాలోని అన్ని మండలాల్లో రామయ్య కల్యాణం వైభవోపేతంగా నిర్వహించనున్నారు.

నేత్రపర్వం.. ఎదుర్కోలు ఉత్సవం భద్రాద్రిలో తరించిన భక్తజనం

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి 'ఎదుర్కోలు' ఉత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను రామాలయం నుంచి ఉత్తరద్వారం వద్దకు తీసుకొచ్చారు. వైకుంఠద్వారం వద్ద శ్రీరామచంద్రమూర్తిని, ఆయనకు అభిముఖంగా సీతమ్మను ఉంచారు. రామయ్య వైపు ఉప ప్రధానార్చకుడు కోటి శ్రీమన్నారాయణాచార్యులు, సీతమ్మ వైపు ఆస్థాన స్థానాచార్యులు కేఈ స్థలశాయి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. అయోధ్య నుంచి రామచంద్రమూర్తి, మిథిలా నగరం నుంచి సీతమ్మ తల్లి వచ్చారని వారి గుణగణాలు, వంశ గౌరవం, ప్రతిభ, శౌర్యాన్ని వివరించారు. రామయ్య గరుత్మంతుడి వాహనంపై ఎందుకు వచ్చారని కేఈ స్థలశాయి ప్రశ్నించగా, త్వరితగతిన రావాలనే కోరికతో గరుత్మంతుడి వాహనంపై రామయ్య తండ్రి వచ్చారని శ్రీమన్నారాయణాచార్యులు బదులు ఇచ్చారు. సీతారాముల కల్యాణాన్ని వీక్షిస్తే ఆ ఇంట సకల శుభాలు కలుగుతాయని వివరించారు. సీతమ్మ, రామయ్య గుణగణాలను వర్ణించిన తర్వాత మంగళవాయిద్యాలు, మేళతాళాల నడుమ వాయిద్యాలకు అనుగుణంగా అర్చకులు మాలా పరివర్తన కార్యక్రమాన్ని నేత్రపర్వంగా జరిపారు. మాలా పరివర్తన కార్యక్రమంలో అర్చకులు చేసిన నృత్య రీతులు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం రామయ్య పక్కన సీతమ్మ తల్లిని ఉంచి ప్రత్యేక హారతులు సమర్పించారు. ఎలక్షన్ కోడ్ కారణంగా దేవాదాయశాఖ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రులు ఎవరూ రాలేదు. అయితే ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలను సీఎస్ శాంతికుమారి దంపతులు, దేవాదాయ కమిషనర్ హనుమంతరావు సమర్పించారు. ఆ తదుపరి సీతారాములకు తాతగుడి సెంటర్ వరకు తిరువీథి సేవ జరిపారు. కార్యక్రమంలో సీఎస్ శాంతికు మారి దంపతులు, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు, కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ రోహిత్ రాజు, ఈవో రమాదేవి పాల్గొన్నారు.




# ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు



తిరుపతి ఏప్రిల్16 ( **లోకంతీరు**) : కడప ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయంలో రేపటినుంచితొమ్మిది రోజులపాటు శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు కొనసాగే బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం అంకురార్పణతో వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా రోజువారి పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆలయం లో శ్రీరామనవమి పర్వదినం, పోతన జయంతిని పురస్కరించుకుని టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 17, 18వ తేదీల్లో కవి సమ్మేళనం జరుపనున్నామని వివరించారు. ప్రముఖ పండితులు కవి సమ్మేళనంలో పాల్గొంటారని పేర్కొన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలుసందర్భంగా ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు.

# భద్రాద్రి రాముడికి సిరిసిల్ల చీరలు



కరీంనగర్, ఏప్రిల్ 16( **లోకంతీరు**), సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కళాకారుడు సీతారాముల కల్యాణానికి చీరను ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అందిస్తున్నడు. ఈ క్రమంలోనే వెల్ది హరిప్రసాద్ మరో అద్భుతమైన చీరను తన చేనేత మగ్గంపై నేసి అబ్బుర పరిచాడు. చీరపై సీతారాముల కళ్యాణ చిత్రం కనిపించే విధంగా.. అలాగే చీర అంచులో భద్రాద్రి దేవాలయంలో ఉన్న సీతారాముల ప్రతిరూపాలు, శంకు, చక్ర, నామాలు వచ్చేలా రూపుదిద్దాడు. చీర బార్డర్లో జైశ్రీరామ్ పేరు వచ్చే విధంగా నేశారు. ఆరు రోజుల పాటు చేనేత మగ్గంపై శ్రమించి ఈ బంగారు, వెండి, జరి పోగు దారాలతో పట్టు చీరను రూపుదిద్దాడు. ఈ చీర బరువు 800 గ్రాములు ఉంటుంది ఇందులో రెండు గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి పట్టు దారాలు ఉన్నాయి. చీర కొంగులో సీతారాముల కళ్యాణం బొమ్మని నేయడం విశేషం. దీన్ని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు అందజేసి సీతారాముల కల్యాణానికి చేరవేసేలా చూస్తున్నాడు. గత సంవత్సరం శ్రీరామ నవమికి కూడా పట్టు పితాంబరం చీరను అందించానని చెప్పారు. ప్రతి సంవత్సరం జరిగే శ్రీ సీతా రాములు కళ్యాణ మహోత్సవానికి పట్టు చీర అందించే అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాడు హరి ప్రసాద్.హరి ప్రసాద్ తనకున్న మేధా శక్తిని కూడగట్టుకొని కార్మిక క్షేత్రంలో ప్రయోగాలు చేయడం మొదలుపెట్టాడు. మొదట అగ్గిపెట్టలో ఇమిడే చీర, సూది రంధ్రంలో దూరే చీర నేసి ఆశ్చర్యానికి గురిచేశాడు. అంతటితో ఆగకుండా దేశంలో ఉన్న ప్రముఖ దేశ, విదేశాల ప్రధానుల నేతల ముఖచిత్రాలు, న్యూజిలాండ్ ప్రధానమంత్రి ముఖచిత్రం వేసి ఆ ప్రధానికి పంపించాడు. భారత రత్న క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ పుట్టినరోజు సందర్భంగా సచిన్ భార్య అంజలి ఫోటోలు మగ్గంపై నేసి అందించాడు. మొన్న దేశంలో జరిగిన జి20 సదస్సు లోగో నేసి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అందించి మన్ననలను పొందాడు. 95 ఏపిసోడ్ మన్ కి బాత్?లో హరి ప్రసాద్ నేసిన చేనేత ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పారు మోదీ. ఎప్పుడు ఎదో ఒక ప్రయోగం చేస్తూనే ఉంటాడు. బుల్లి మర మగ్గం తయారు చేసి దానిపై వస్త్రాన్ని వేసి అందరినీ ఆశ్చర్యపడేలా చేశాడు.ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్న హరి ప్రసాద్ సిరిసిల్లకు ఒక బ్రాండ్ ఇమేజ్ ఉండాలనే ఉద్దేశంతో కార్మిక, ధార్మిక జిల్లా అయిన "రాజన్న సిరిపట్టు" అని నామకరణం చేసి రాజన్న సిరి పట్టు అనే బ్రాండ్ మీద దేశ, విదేశాలకు విస్తరించేలా చేశాడు. తెలంగాణ లోనే మొదటి డబుల్ పేటి మర మగ్గం తయారు చేసుకొని అద్భుత ఆవిష్కరణలు చేస్తున్నాడు. దేశ ప్రధాని మన్నలను పొందిన వెల్ది హరిప్రసాద్.. గత సంవత్సరం అయోధ్యలో నిర్మించిన రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అరుదైన కానుకను అందజేశాడు. చేనేత మగ్గంపై 20 రోజుల పాటు శ్రమించి బంగారు పట్టు చీర అంచులో అయోధ్య రామ మందిరం, శ్రీ రామ పట్టాభిషేకం, జై శ్రీరామ్,






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.